క్లుప్తంగా

బీసీ సంక్షేమ సంఘం మండల అధ్యక్షుడిగా విష్ణు



రఘునాథపల్లి: బీసీ సంక్షేమ సంఘం మండల అధ్యక్షుడిగా జాఫర్‌గూడేనికి చెందిన కావటి విష్ణుయాదవ్‌ను ఏకగ్రీవంగా నియమించినట్లు నియోజకవర్గం ఇన్‌చార్జ్ గంటి ఉపేందర్ యాదవ్ గురువారం తెలిపారు. మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన బీసీ సంక్షేమ సంఘం సమావేశంలో ఆయన మాట్లాడుతూ బీసీలు ఐకమత్యంగా ఉంటేనే ఏదైనా సాధించవచ్చని తెలిపారు. సమావేశంలో ముక్కెర శ్రవణ్, నాగరాజు, రమేష్, రవీందర్,శ్రావణ్, మణికంఠ, గణేష్ పాల్గొన్నారు.

'పొన్నాల' జన్మదిన వేడుకలు



జనగామ: పట్టణంలోని ఆర్టీసీ చౌరస్తాలో మాజీ మంత్రి పొన్నాల లక్ష్మయ్య జన్మదిన వేడుకలు పొన్నాల యువసేన ఆధ్వర్యంలో గురువారం నిర్వహించారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి అన్నదానం చేపట్టారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు ధర్మపురి శ్రీనివాస్, నీల రాంమనోహర్, నీల యాదగిరి, మల్లిగారి రాజు, ఎండీ అన్వర్, ఎండీ మాజీద్, గుర్రం నాగరాజు, గురువయ్య, బుర్ర శ్రీనివాస్ గౌడ్, నాగమళ్ళ శ్రీనివాస్, దేవరాయ నాగరాజు, ఉడు గుల నర్సింహులు, ప్రవీణ్, మహేందర్‌రెడ్డి, శ్రీనివాస్, పరశురాములు, శ్రీనివాస్‌రెడ్డి ఉన్నారు.

నాసిరకం రోడ్లపై విచారణ జరిపించాలి

చిల్పూరు: బీఆర్ఎస్ నాయకుల అవినీతి, సంబంధిత అధికారుల అసమర్థతతో మండలంలోని పల్లగుట్ట గ్రామంలో 8 నెలల క్రితం 1, 2 వార్డుల్లో నిర్మించిన సీసీ రోడ్లు కంకర రోడ్లుగా మారాయని.. దీనిపై విచారణ జరిపాలంటూ కాంగ్రెస్ నాయకులు గురువారం రోడ్డుపై నిరసన తెలిపారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ గ్రామాల్లో సీసీ రోడ్లు నిర్మిస్తున్న సమయంలో సంబంధిత అధికారులు ఉండాలనే నిబంధనలు ఉన్నాయన్నారు. మండలంలో అధికార పార్టీ నాయకులకు కొమ్ముకాస్తూ అధికారులు లేకున్నా ఇష్టానుసారంగా నాణ్యత లేకుండా నిర్మించడంతో పదేళ్ల పాటు ఉండాల్సిన రోడ్లు 8 నెలలు దాటకముందే కంకర తేలాయని అన్నారు. జిల్లా కలెక్టర్ స్పందించి మండలంలో నిర్మించిన సీసీ రోడ్లపై విచారణ చేపట్టి రోడ్లకు మరమ్మతు చేయాలని కోరారు. కాంగ్రెస్ పార్టీ గ్రామ కమిటీ అధ్యక్షుడు దార రాజు, వేల్పుల గట్టేష్, రజనీకుమార్, యేసు, వెంకటయ్య, అనీల్, యాకూబ్, కుమార్, చేరాలు ఉన్నారు.

ఇసుక అక్రమంగా రవాణా చేస్తే చర్యలు



జఫర్‌గఢ్: అనుమతులు లేకుండా ఇసుకను రవాణా చేస్తే చర్యలు తప్పవని స్థానిక ఎస్సై మహేందర్ హెచ్చరించారు. పోలీస్, రెవెన్యూ శాఖల వారి ఆధ్వర్యంలో మండలంలోని ఉప్పుగల్లు, కూనూర్ గ్రామాల మీదుగా ఉన్న ఆకేరు వాగు నుంచి అక్రమంగా సాగిస్తున్న ఇసుక రవాణాపై గురువారం దాడులు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్సై విలేకరులతో మాట్లాడుతూ ఎలాంటి అనుమతులు లేకుండా ఆకేరు వాగు నుంచి ఇసుకను తరలించకూడదన్నారు. ఒకవేళ ఇసుకను అక్రమంగా తరలించినట్లయితే ట్రాక్టర్లు, వ్యక్తులపైన కేసులు నమోదు చేయడంతో పాటు కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. కాగా దాడిలో పట్టుబడిన ఇసుక ట్రాక్టర్లను పోలీస్‌స్టేషన్‌కు తరలించి బాధ్యులపై కేసులు నమోదు చేసినట్లు ఆయన తెలిపారు. కార్యక్రమంలో సిబ్బంది పాల్గొన్నారు.

కాంగ్రెస్ పార్టీ గ్రామ కమిటీల ఎన్నిక


బాలయ్య,


మహాత్మాచారి

బచ్చన్నపేట: మండలంలోని కట్కూర్, బచ్చన్నపేటల్లో కాంగ్రెస్ పార్టీ నూతన గ్రామ కమిటీలను గురువారం ఎన్నుకున్నారు. గ్రామ కమిటీ అధ్యక్షులుగా చింతల బాలయ్య, కోడూరి మహాత్మాచారి, ఉపాధ్యక్షులుగా గందమల్ల కిష్టయ్య, కుంట్ల కర్ణాకర్, పుట్ట నర్సింహులు, ప్రధాన కార్యదర్శి కర్రె నరేష్, గుడుగుల సతీష్, మహిళా అధ్యక్షురాలు నీల కృష్ణవేణి, ప్రధాన కార్యదర్శి బావండ్ల సువర్ణ, కమిటీ సభ్యులను ఎన్నుకున్నామని తెలిపారు. కార్యక్రమంలో నాయకులు నిడిగొండ శ్రీనివాస్, చిలువేరు భిక్షపతి, రమేష్, వెంకటేష్, గోలి బుచ్చిరాజు, పిట్టల శ్రీనివాస్, బొజ్జ వెంకట్, అయ్యాల్లం, ఆంజనేయులు, చెంద్రయ్య, లక్ష్మయ్య తదితరులు పాల్గొన్నారు.


జనగామ: కాంగ్రెస్ ఆధ్వర్యంలో సేవాలాల్ జయంతి వేడుకలు


జనగామ: జనగామ మండలం కొర్రతండాలో పూజలు చేస్తున్న గిరిజనులు


జనగామ: పట్టణంలోని నెహ్రూపార్కు ఏరియాలో వేడుకల్లో బీజేపీ నాయకులు


పాలకుర్తి టౌన్/పాలకుర్తి: కొండపురంలో.. కాంగ్రెస్ పార్టీ నియోజక వర్గ ఇన్‌చార్జ్ ఝాన్సీ రెడ్డి

మహనీయుడు సేవాలాల్ మహరాజ్

గిరిజనుల ఆధ్యాత్మిక గురువు సంత్ సేవాలాల్ మహరాజ్ జయంతిని జిల్లా వ్యాప్తంగా గురువారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సేవాలాల్ చిత్రపటాలకు పూలమాలలు వేసి పూజలు నిర్వహించారు. అనంతరం పలువురు మాట్లాడుతూ బంజారా జాతి రక్షణ కోసం సేవాలాల్ మహరాజ్ నిరంతర పోరాటం చేసిన మహనీయుడని అన్నారు. ఆయా కార్యక్రమాల్లో అధికారులు, ప్రజాప్రతినిధులు, పలు పార్టీలు, గిరిజన సంఘాల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

–సాక్షి నెట్‌వర్క్


జనగామ: పట్టణంలో సేవాలాల్ జయంతి వేడుకలు నిర్వహిస్తున్న ఉత్సవ కమిటీ సభ్యులు


రఘునాథపల్లిలో..


నర్మెట చౌరస్తాలో..


తరిగొప్పులలో..


జఫర్‌గఢ్‌లో ..


కొడకండ్ల: చెరువుముందు తండలో..

క్రీడలతో మానసిక ఉల్లాసం


మాట్లాడుతున్న బెలిదె వెంకన్న

స్టేషన్‌ఘన్‌పూర్: క్రీడలతో దేహదారుఢ్యంతో పాటు మానసిక ఉల్లాసం కలుగుతుందని రైస్ మిల్లర్స్ అసోసియేషన్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు, ప్రథమ బహుమతి దాత బెలిదె వెంకన్నగుప్తా అన్నారు. మండల పరిధి సమిలిగొండలో గ్రామ యూత్ క్లబ్ ఆధ్వర్యాన కడియం ఫౌండేషన్ సహకారంతో నిర్వహిస్తున్న ఉమ్మడి జిల్లా స్థాయి కబడ్డీ క్రీడా పోటీలు బుధవారం రాత్రి ముగిశాయి. హనుమకొండ జేఎన్ఎస్, అశోక్‌నగర్ జట్ల మధ్య జరిగిన ఫైనల్స్‌లో అశోక్‌నగర్ జట్టు విజేతగా నిలిచింది. అనంతరం ఎంపీటీసీ పురమాని రజాక్‌యాదవ్ అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో విజేతలకు నగదు బహుమతులు అందజేశారు. విన్నర్ అశోక్‌నగర్ జట్టుకు రూ.50,116, రన్నరప్ హనుమకొండ జేఎన్ఎస్ జట్టుకు రూ.30,116, మూడో స్థానంలో నిలిచిన మేడారం లక్ష్మీపురం జట్టుకు రూ.20,116, నాలుగో స్థానంలో నిలిచిన మహబూబాపల్లి జట్టుకు రూ.15,116, ఐదవ స్థానం హనుమకొండ ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాల జట్టుకు రూ.10,116, ఆరవ స్థానం రాఘవపురం జట్టుకు రూ.8,116 నగదు బహుమతి, షీల్డులు ప్రదానం చేశారు. మాజీ సర్పంచ్ ఉప్పలస్వామి, ఎంపీటీసీ రజాక్‌యాదవ్, సీనియర్ బాల్‌బ్యాడ్మింటన్ కోచ్ ప్రభాకర్, పీఈటీలు, దిలీప్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

నేటి దేశ వ్యాప్త సమ్మెను జయప్రదం చేయాలి


పోస్టర్లను ఆవిష్కరిస్తున్న మహేందర్

రఘునాథపల్లి: నేటి దేశ వ్యాప్త సమ్మెను జయప్రదం చేయాలని వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా సహాయ కార్యదర్శి గంగాపురం మహేందర్ పిలుపునిచ్చారు. మండలంలోని కోమళ్ల గ్రామంలో గురువారం ఉపాధి కూలీలతో కలిసి సమ్మె పోస్టర్లను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న వ్యతిరేక విధానాలకు నిరసనగా చేపడ్తున్న సమ్మె, బంద్‌ను జయప్రదం చేయాలని కోరారు.

జనగామ రూరల్: కేంద్ర ప్రభుత్వం అనురిస్తున్న రైతు వ్యతిరేఖ విధానాలకు నిరసనగా తలపెట్టిన బంద్‌ను విజయవంతం చేయాలని ఉపాధ్యాయ సంఘాల పోరాట సంఘాల జిల్లా కమిటీ పిలుపునిచ్చింది. ఈ మేరకు పట్టణంలోని అంబేడ్కర్ విగ్రహం వద్ద వివిధ సంఘాల నాయకులు నిరసన చేపట్టారు. యూఎస్‌పీఎస్ నాయకుడు చంద్రశేఖర్, లక్ష్మయ్య, దివాకర్‌రెడ్డి, ఆకుల శ్రీనివాస్,నాగుల రాజు, చొక్కయ్య, కృష్ణ సయాద్, భాస్కర్ పాల్గొన్నారు.

మినీ జాతరకు ఏర్పాట్లు పూర్తి

బచ్చన్నపేట: మండలంలోని మన్‌సాన్ పల్లి గ్రామంలో ఈ నెల 20 నుంచి జరుగనున్న మినీ సమ్మక్క–సారలమ్మ జాతరకు నిర్వాహకులు అన్ని ఏర్పాట్లను పూర్తి చేశారు. తల్లుల గద్దెలకు, ఎల్లమ్మ ఆయలయానికి రంగులు వేయించారు. గురువారం మాజీ సర్పంచ్ పంజాల తార, జాతర నిర్వాహకులు మాట్లాడుతూ ముందు రోజు రాత్రి ఎల్లమ్మ దేవతకు గ్రామస్తులు భోనాలను చేస్తారని తెలిపారు. గ్రామం చివర ప్రభుత్వ భూమిలోని గుబ్బడిగుట వద్ద జాతర నిర్వహిస్తున్నట్లు చెప్పారు. ఆలయ అభివృద్ధికి అధికారులు సహకరించాలని గ్రామస్తులు కోరారు.

దుర్గానగర్‌కాలనీ సమస్యలు పరిష్కరించండి


వినతి పత్రం అందజేస్తున్న కాలనీవాసులు

జనగామ: పట్టణంలోని దుర్గానగర్ స్ట్రీట్ నంబర్ –3లో దీర్ఘకాలికంగా ఉన్న సమస్యలను పరిష్కరించాలని కోరుతూ రెండో వార్డు కౌన్సిలర్ వాకుడోత్ అనిత ఆధ్వర్యంలో మున్సిపల్ చైర్‌పర్సన్ పోకల జమునలింగయ్య, కమిషనర్ వెంకటేశ్వర్లుకు గురువారం కాలనీవాసులు వినతి పత్రం అందించారు. సీసీ రోడ్డు నిర్మాణం, శానిటేషన్ నిర్వహణ, సమస్యలపై గతంలో అధికారులకు వినతి చేసినా పట్టించుకోలేదన్నారు. పిచ్చి మొక్కలు, అస్తవ్యస్తంగా మారిన శానిటేషన్‌తో, రాత్రి సమయంలో తిరుగుతున్న పాములతో తమ ప్రాణాలకు గ్యారంటీ లేకుండా పోతుందని ఆందోళన వ్యక్తం చేశారు. కాలనీ సమస్యల పరిష్కారంపై దృష్టి సారించాలని విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో కాలనీ వాసులు వెంకటేశం, బుచ్చయ్య, కుమార్, తుకారాం, ఆంజనేయులు, కనకయ్య తదితరులు ఉన్నారు.

ఆర్డీఓ విచారణ


ప్రభుత్వ భూమిని పరిశీలిస్తున్న ఆర్డీఓ రామ్మూర్తి

జఫర్‌గఢ్: కోనాయిచలం గ్రామ రెవెన్యూ పరిధిలోని 161 సర్వే నంబర్‌కు సంబంధించిన 26 ఎకరాల 22 గుంటల ప్రభుత్వ స్థలాన్ని స్టేషన్‌ఘన్‌పూర్ ఆర్డీఓ వాసం రామ్మూర్తి గురువారం సందర్శించారు. ఇట్టి భూమి కొంత అక్రమణకు గురైందని వచ్చిన ఫిర్యాదు మేరకు రెవెన్యూ అధికారులు విచారణ చేపట్టారు. ఇందులో భాగంగా ఆర్డీఓ రామ్మూర్తి ప్రభుత్వ భూమిని క్షేత్ర స్థాయిలో పరిశీలించడంతో పాటు భూమి ఆక్రమణకు గురైందా లేదా అన్న విషయాన్ని తెలుసుకునేందుకు సర్వేయర్ల ద్వారా సర్వే చేపట్టారు. సర్వే చేసి భూమికి హద్దులు నిర్ణయించనున్నట్లు తెలిపారు. ప్రభుత్వ భూమిని ఎవరు అక్రమించినా సహించేది లేదన్నారు. సర్వే కార్యక్రమాన్ని వెగవంతంగా పూర్తి చేయనున్నట్లు ఆయన తెలిపారు. తహసీల్దార్ ఆంజనేయులు, ఆర్ఐ అనిల్‌బాబు పాల్గొన్నారు.

పారిశుద్ధ్యంపై ప్రత్యేక దృష్టి సారించాలి


స్టేషన్‌ఘన్‌పూర్: మాట్లాడుతున్న డీటీ విజయ్‌కుమార్

స్టేషన్‌ఘన్‌పూర్: గ్రామంలో పారిశుద్ధ్య పనులపై అధికారులు, సిబ్బంది ప్రత్యేక చొరవతో పనిచేయాలని ఛాగల్లు గ్రామ ప్రత్యేక అధికారి, డిప్యూటీ తహసీల్దార్ విజయ్‌కుమార్ అన్నారు. మండలంలోని ఛాగల్లు గ్రామ పంచాయతీ కార్యాలయంలో కార్యదర్శి అశ్విన్‌రెడ్డి అధ్యక్షతన గురువారం గ్రామసభను నిర్వహించారు. ఈ సందర్భంగా ముందుగా గ్రామంలో బెల్టుషాపుల నిర్మూలనపై తీర్మానం చేశారు. అదేవిధంగా మాదకద్రవ్యాలు, మత్తు పదార్థాల వినియోగంపై కలిగే అనర్థాలపై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో ఎంపీటీసీ కనకం స్వరూపగణేష్, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

సమస్యల పరిష్కారానికే గ్రామ సభ

చిల్పూరు: గ్రామంలో నెలకొన్న సమస్యలను పరిష్కరించేందుకే ప్రత్యేక గ్రామసభ అని డీటీ, గ్రామ ప్రత్యేకాధికారి విమల అన్నారు. పల్లగుట్ట లో పంచాయతీ కార్యదర్శి బాపునాయక్ అధ్యక్షతన గ్రామసభ నిర్వహించారు. ముందుగా కాంగ్రెస్ పార్టీ నాయకుడు వేల్పుల గట్టయ్య మాట్లాడారు. కార్యక్రమంలో సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

అవకాశం వస్తే మళ్లీ గ్రామానికి సేవచేస్తా

అవకాశం వస్తే గ్రామానికి మళ్లీ ప్రజాప్రతినిధిగా సేవ చేస్తానని నష్కల్ మాజీ సర్పంచ్ కర్ణకంటి స్వప్నవెంకటేష్ అన్నారు. గ్రామంలో కార్యదర్శి స్నేహ అధ్యక్షతన నిర్వహించిన గ్రామసభలో ఆయన మాట్లాడారు.

జీపీ సిబ్బందికి సన్మానం

జఫర్‌గఢ్: మండలంలోని సాగరం గ్రామ పంచాయతీ సిబ్బందిని గ్రామ ప్రత్యేక అధికారి, తహసీల్దార్ ఆంజనేయులు గురువారం సన్మానించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన గ్రామసభలో ఆయన మాట్లాడారు.

చిల్పూరు: గ్రామానికి నిజమైన సేవకులు గ్రామ పంచాయతీ కార్మికులని మండల పశువైద్యాధికారి, ఫతేపూర్ గ్రామ ప్రత్యేకాధికారి మూడికె అనేష్ అన్నారు. ఫతేపూర్‌లో గ్రామసభను పంచాయతీ కార్యదర్శి పెల్లి హరిప్రసాద్ అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా పంచాయతీ కార్మికులను శాలువాలతో ఘనంగా సన్మానించారు.

గ్రామాలను శుభ్రంగా ఉంచుకోవాలి

బచ్చన్నపేట: మండలంలోని అన్ని గ్రామాల పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని ప్రత్యేక అధికారులు అన్నారు. గురువారం ఆయా గ్రామాల గ్రామపంచాయతీల్లో స్పెషల్‌డ్రైవ్ కార్యక్రమంలో భాగంగా ప్రత్యేక సమావేశాలను ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడారు.

భవన నిర్మాణ కార్మికులు ఐక్యంగా ఉండాలి


మాట్లాడుతున్న తాటికొండ మధు

స్టేషన్‌ఘన్‌పూర్: తెలంగాణ భవన నిర్మాణ రంగాల కార్మికులు ఐక్యంగా ఉండాలని బీఎస్ఆర్‌కేఎస్ రాష్ట్ర కోశాధికారి, ఘన్‌పూర్ పట్టణ అధ్యక్షుడు తాటికొండ మధు, ఉపాధ్యక్షులు గోనెల రాజు, శాగ వీరయ్య అన్నారు. స్థానిక భవన నిర్మాణ రంగాల కార్మికుల భవనంలో గురువారం ఏర్పాటు చేసిన బీఎస్ఆర్‌కేఎస్ సమావేశంలో ఆయన మాట్లాడారు. ఆంధ్రా, బిహార్ తదితర రాష్ట్రాల కార్మికులు అధిక సంఖ్యలో తెలంగాణలో భవన నిర్మాణ పనులు చేస్తుండగా స్థానిక కార్మికులు జీవనోపాధి కోసం పట్టణాలకు వలసలు వెళ్లాల్సి వస్తోందన్నారు. ప్రస్తుతం పెరిగిన నిత్యావసర వస్తువుల ధరలకు అనుగుణంగా భవన నిర్మాణ రంగంలో వివిధ పనులకు నిర్ణయించిన నిర్దిష్ట ధరలను ఇతర రాష్ట్రాల మేస్త్రీలు, భవన నిర్మాణ కూలీలు ఇష్టానుసారంతా తీసుకోవడంతో స్థానిక కార్మికులకు పని లేకుండా పోతున్నదని అన్నారు. కార్యక్రమంలో సంఘం ఘన్‌పూర్ ప్రధాన కార్యదర్శి మునిగెల రాజు, జిల్లా ఉపాధ్యక్షుడు అనీల్‌కుమార్, నాయకులు పాల్గొన్నారు.

సైబర్ మోసాలపై అప్రమత్తంగా ఉండాలి


మాట్లాడుతూన్న సీఐ మహేందర్‌రెడ్డి

పాలకుర్తి టౌన్: సైబర్ మోసాలపై ప్రజలు అప్రమత్తంగా ఉండాలని పాలకుర్తి సీఐ గట్ల మహేందర్ రెడ్డి అన్నారు. గురువారం పాలకుర్తి పోలీస్‌స్టేషన్‌లో విలేకరుల సమావేశంలో సీఐ మాట్లాడారు. సైబర్ నేరగాళ్లు డిస్కౌంట్‌లు, ఆఫర్లు, సర్‌ప్రైజ్ గిఫ్ట్‌లు, గిఫ్ట్ కూపన్లు అంటూ సరికొత్త మోసాలకు పాల్పడుతూన్నారని సైబర్ నేరగాళ్ల బారిన పడే బాధితుల సంఖ్య పెరుగుతూనే ఉందని యువత, ప్రజలు అప్రమత్తంగా ఉండాలన్నారు. పాలకుర్తి సర్కిల్ పరిధిలో పాత నేరగాళ్లపై ప్రత్యేక నిఘా పెట్టి, పోలీసుల పెట్రోలింగ్‌ను పెంచుతామని సీఐ తెలిపారు. ఎస్సై యాకుబ్ హూస్సేన్, పోలీస్ సిబ్బంది సోమిరెడ్డి, రవీందర్, భాస్కర్, యాకయ్య, కుమారస్వామి, సోమేశ్ పాల్గొన్నారు.

బుల్లెట్‌లో మంటలు


దగ్ధమైన బుల్లెట్ వాహనం

జనగామ: టైర్లలో గాలి నింపుతుండగా.. ప్రమాదవశాత్తు ఇంజన్‌లో మంటలు అంటుకుని రాయల్ ఎన్‌ఫీల్డ్ దగ్ధమైన సంఘటన గురువారం పట్టణంలో జరిగింది. వివరాలు ఇలా ఉన్నాయి. లింగాలఘనపురం మండలం నెల్లుట్ల గ్రామానికి చెందిన నాగరాజు 2 నెలల క్రితం రాయల్ ఎన్‌ఫీల్డ్ వాహనాన్ని కొనుగోలు చేశాడు. పట్టణంలోని హనుమకొండ రోడ్డు పెట్రోల్ బంక్ సమీపంలోని పంక్చర్ కొట్టులో వాహన టైర్లలో గాలి నింపుతుండగా ఇంజన్‌లో నుంచి ఒక్కసారిగా మంటలు చెలరేగాయి. అక్కడే ఉన్న స్థానికులు వెంటనే స్పదించి మంటలు ఆర్పే ప్రయత్నం చేసినా ఫలితం లేకపోవడంతో అగ్నిమాపక శాఖకు సమాచారం అందించారు. ఫైర్ ఇంజన్ అక్కడకు చేరుకుని మంటలను ఆర్పేసింది. అప్పటికే బుల్లెట్ దాగ్ధమైపోయింది.

విశ్వనాథపురంలో హైమాస్ట్ లైట్ల ప్రారంభం


హైమాస్ట్ లైట్లను ప్రారంభిస్తున్న మల్లేశం

స్టేషన్‌ఘన్‌పూర్: ఎంపీ పసునూరి దయాకర్ నిధుల నుంచి మండలంలోని విశ్వనాథపురంలో రూ.3.50లక్షలతో ఏర్పాటు చేసిన హైమాస్ట్ లైట్లను గురువారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథిగా హాజరైన మాజీ సర్పంచ్ అనుమాల మల్లేశం మాట్లాడుతూ విశ్వనాథపురంలో హైమాస్ట్ లైట్లను ఏర్పాటు చేయడం సంతోషంగా ఉందని, సదరు నిధులకు సహకరించిన ఎంపీ పసునూరి దయాకర్, ఎమ్మెల్యే కడియం శ్రీహరికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. గ్రామ ప్రత్యేక అధికారి, డీటీ విజయ్‌కుమార్, పంచాయతీ కార్యదర్శి భవాని, తాజా మాజీ ఉపసర్పంచ్ దాను నర్సయ్య, మాజీ వార్డు సభ్యులు చందన, యాకయ్య, సరోజన, చంద్రు, పరశురాములు పాల్గొన్నారు.

పదో తరగతి మార్కుల వెరిఫికేషన్

కొడకండ్ల: మండలంలోని అన్ని యాజమాన్యాల ఉన్నత పాఠశాలల్లోని పదో తరగతి విద్యార్థుల ఫార్మెటీవ్ అసెస్‌మెంట్ మార్కులను గురువారం మండల బృందం పరిశీలించింది. మండల నోడల్ ఆఫీసర్ గ్రేస్‌కేజియారాణి ఆధ్వర్యంలో బృందం సభ్యులు అన్ని పాఠశాలలను సందర్శించి రికార్డులను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో టీం లీడర్ యాకయ్య, సభ్యులు శ్రీకాంత్‌రెడ్డి, చంద్రమౌళి, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

టీజీఎల్ఏ క్యాలెండర్ ఆవిష్కరణ

జనగామ రూరల్: తెలంగాణ గెజిటెడ్ లెక్చరర్ల అసోషియేషన్ (టీజీఎల్ఏ 711) జిల్లా కమిటీ ఆధ్వర్యంలో గురువారం డీఐఈఓ బైరి శ్రీనివాస్, డెక్ సభ్యులు ఆంజనేయరాజు చేతుల మీదుగా నూతన సంవత్సర క్యాలెండర్‌ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా బైరి శ్రీనివాస్ మాట్లాడుతూ ప్రభుత్వ కళాశాలల అభివృద్ధికి ప్రతి ఒక్కరు కృషి చేయాలని కోరారు. కార్యక్రమంలో సంఘం జిల్లా అధ్యక్షుడు మాలి అశోక్, వర్కింగ్ ప్రెసిడెంట్ మాధం శెట్టి వరుధిని, ప్రధాన కార్యదర్శి రాజేష్, జీవనజ్యోతి, జాంబు, సంతోషిని, సునీత, శ్వేత, రాజు పాల్గొన్నారు.

స్టడీ మెటీరియల్ పంపిణీ

జనగామ రూరల్: మండలంలోని చౌడారం ఉన్నత పాఠశాల పదో తరగతి విద్యార్థులకు సావిత్రి బాయి పూలే ఫౌడేషన్ వ్యవస్థాపక అధ్యక్షుడు యాసారపు కరుణాకర్ స్టడీ మెటీరియల్‌ను గురువారం పంపిణీ చేశారు. విద్యార్థులు సమయాన్ని వృథాచేయకుండా కష్టపడి చదువుకోవాలని అన్నారు. జీపీ సెక్రెటరీ రాజు, సంపత్ పాల్గొన్నారు.

నిస్వార్థ సేవకుడు బొమ్మగాని ధర్మభిక్షం

జనగామ రూరల్: బడుగు బలహీనవర్గాల కోసం నిత్యం పోరాడిన నిస్వార్థ సేవకుడు బొమ్మగాని ధర్మభిక్షం అని సీపీఐ జిల్లా కార్యదర్శి సీహెచ్ రాజారెడ్డి అన్నారు. గురువారం ధర్మభిక్షం జయంతిని పట్టణంలోని గబ్బెట గోపాల్ రెడ్డి భవన్‌లో బీసీ హక్కుల సాధన సమితి ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా ధర్మభిక్షం చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు.

సంక్షిప్త సమాచారం

హైదరాబాద్ తరలిన గురుకుల టీచర్ అభ్యర్థులు

జనగామ రూరల్: జిల్లాలో 20 మంది గురుకుల టీచర్ ఉద్యోగాలకు ఎంపికయ్యారు. కాగా, గురువారం సీఎం రేవంత్‌రెడ్డి చేతుల మీదుగా నియామక పత్రాలు అందుకోవడానికి జిల్లా నుంచి బస్సులో హైదరాబాద్‌లోని ఎల్‌బీ స్టేడియానికి వెళ్లారు. కలెక్టరేట్ వద్ద బస్సును జెడ్పీ సీఈఓ అనిల్‌కుమార్ జెండా ఊపి ప్రారంభించారు.

స్వచ్ఛమైన నీటిని తాగాలి

బచ్చన్నపేట: అందరూ స్వచ్ఛమైన నీటిని తాగి ఆరోగ్యంగా ఉండాలని మండలంలోని కేసిరెడ్డిపల్లి గ్రామ ప్రత్యేక అధికారి వేణుగోపాల్ అన్నారు. గురువారం గ్రామ పంచాయతీ కార్యాలయంలో సమావేశాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామంలోని వాటర్ ప్లాంట్‌ను సంవత్సర కాలం పాటు వేలం వేసినట్లు తెలిపారు. ఒక్కో క్యాన్‌కు రూ.5 చెల్లించి గ్రామస్తులు ఫిల్టర్ వాటర్‌ను తీసుకెళ్లాలని, కాంట్రాక్ట్‌ను కంతి యాకూబ్‌కు అప్పగించినట్లు చెప్పారు.

ఆడపడుచులకు చీరల పంపిణీ

కొడకండ్ల: ఆడపడుచులకు మేడారం సమ్మక్క–సారలమ్మ పండుగ కానుకగా హనుమాండ్ల ఝాన్సీరాజేందర్‌రెడ్డి ట్రస్ట్ ఆధ్వర్యంలో చీరలు పంపిణీ చేస్తున్నారని నియోజకవర్గ కాంగ్రెస్ సీనియర్ నాయకుడు పెదగాని సోమయ్య అన్నారు. గురువారం కొడకండ్ల, ఏడునూతుల, పాకాల, రామవరం గ్రామాల్లో మహిళలకు చీరలను ఆయన పంపిణీ చేశారు.

ఆర్థికసాయం

రఘునాథపల్లి: మండలంలోని ఇబ్రహీంపూర్ గ్రామానికి చెందిన చింత భిక్షపతి ఇటీవల అనారోగ్యంతో మృతి చెందాడు. గురువారం కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో బాధిత కుటుంబ సభ్యులను పరామర్శించి రూ. 10 వేలు సాయం అందజేశారు. శ్రీనివాస్, నరేష్, గౌస్‌మియా, సంపత్ పాల్గొన్నారు.

ధర్మపురంలో..

దేవరుప్పుల: మండలంలోని ధర్మాపురం గ్రామానికి చెందిన ఏషమల్ల వెంకటయ్య ఇటీవల అనారోగ్యంతో మృతి చెందాడు. బాధిత కుటుంబాన్ని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు కృష్ణమూర్తి పరామర్శించి ఆర్థిక సాయం అందించారు.

దివ్యాంగుడికి..

జనగామ రూరల్: ఓ ప్రైవేట్ కంపెనీలో ఉద్యోగం వచ్చి ఉండేందుకు హాస్టల్ ఫీజు లేక ఇబ్బందులు పడుతున్న పాలకుర్తికి చెందిన దివ్యాంగుడు ఏనుగుతల నాగరాజుకు పొన్నాల లక్ష్మయ్య పంపిన రూ.6వేల సాయం నాయకులు అందజేశారు. శ్రీనివాస్, మజీద్, మహేష్, గోవిందరెడి పాల్గొన్నారు.

వైన్‌షాపు సీజ్

పాలకుర్తి టౌన్: మండల కేంద్రంలో బెల్టు షాపులకు అధిక ధరకుల మద్యం విక్రయిస్తున్న శ్రీదుర్గ వినాయక వైన్స్ షాపుపై కేసు నమోదు చేసి సీజ్ చేసి రూ.3లక్షల జరిమాన విధించినట్లు ఎక్సైజ్ అధికారులు తెలిపారు. గత మూడు రోజుల క్రితం ఎక్సైజ్ శాఖ ఎన్‌ఫోర్స్‌మెంట్ అధికారులు ఎంఆర్‌పీ కంటే అధిక ధరలకు మద్యం విక్రయాలు జరుపుతుండడంతో శ్రీదుర్గ వినాయక వైన్స్ షాపును తనిఖీ చేసి సీజ్ చేసినట్లు తెలిపారు.

భూమిని అప్పగించాలి

జనగామ రూరల్: కొనుగోలుదారులకు భూమిని అప్పగించాలని మాజీ జిల్లా రియల్ ఎస్టేట్ వ్యాపారుల సంఘం అధ్యక్షుడు మందాడి రవీందర్ అన్నారు. సీపీఎం ఆధ్వర్యంలో చేపట్టిన దీక్షకు రియల్ ఎస్టేట్ వ్యాపారులు మద్దతు పలికారు. ఈ సందర్భంగా వారు మాట్లాడారు. అడ్డూరి రమేష్, సీపీఎం నాయకులు జోగు ప్రకాష్, దామోదర్ రెడ్డి, నాగేష్, జోగారెడ్డి, నరసింహులు, రాములు, ఖాదర్‌పాషా పాల్గొన్నారు.

